## క్లుప్తంగా

### ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



ఇరుముడి పూజలో నాయకులు, భక్తులు

కడ్తాల్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రేఖ్యా తండాలో సేవాలాల్ మాలధారణ స్వాములు ఇరుముడి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు భక్తిభావం పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, నాయకులు కృష్ణనాయక్, శ్రీనునాయక్, సేవ్యా, లక్ష్మణ్, నరేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

### అలైన్‌మెంట్ మార్చే వరకు పోరాటం

బీజేపీ మండల అధ్యక్షుడు మహేశ్



దీక్షకు సంఘీభావం తెలిపిన నాయకులు

కడ్తాల్: హైటెన్షన్ లైన్ అలైన్‌మెంట్‌ను మార్చే వరకు పోరాటం ఆగదని, బీజేపీ మండల అధ్యక్షుడు దోనాదుల మహేశ్ అన్నారు. మంగళవారం 16వ రోజుకు చేరిన రిలే దీక్షలకు మహేశ్, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తప్పుడు అలైన్‌మెంట్‌తో పేదల పొలాల మీదుగా హైటెన్షన్ లైన్ వేయడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే అలైన్‌మెంట్‌ను మార్చి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేశవులుగౌడ్, వెంకట్ రాములుగౌడ్, పెంటారెడ్డి, సత్తయ్య, అభిషేక్‌రెడ్డి, రాజేందర్‌యాదవ్, రవీందర్‌రెడ్డి, జంగయ్య, రాములుయాదవ్, వెంకటేశ్, పాండు తదితరులు ఉన్నారు.

### ఆయుర్వేద వైద్యంపై అవగాహన అవసరం



ధన్వంతరి పూజలో డాక్టర్ మంజుల తదితరులు

మంచాల: మండల పరిధిలోని జాపాలలో జాతీయ ఆయుర్వేద దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆయుర్వేద వైద్యశాలలో డాక్టర్ జి.మంజుల ఆధ్వర్యంలో ధన్వంతరి పూజ చేశారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మంజుల మాట్లాడుతూ.. ఆయుర్వేద శాస్త్ర మూల పురుషుడు ధన్వంతరి పుట్టినరోజు సందర్భంగా ఆయుర్వేద దినోత్సవం నిర్వహించాలని ఆయుష్ మంత్రిత్వ శాఖ నిర్దేశించిందన్నారు. ఆయుర్వేద వైద్యం ప్రాముఖ్యతను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎన్‌ఓ విజయ, యోగా ఇన్‌స్ట్రక్టర్ భాస్కర్, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మురళీ మోహన్, ఫీల్డ్‌అసిస్టెంట్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలు పరిష్కరించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

మంచాల: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవతీసుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని జాపాలలో సీపీఎం నాయకులు నాయకులు పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామ సమస్యలపై పంచాయతీ కార్యదర్శి మురళీమోహన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు వై.జగన్, లెనిన్, గ్రామ కార్యదర్శి పాపిరెడ్డి, నాయకులు జంగయ్య, వినోద్, నర్సింహ, భాస్కర్, పాండు, రావూఫ్, లచ్చినారి, ఆసిఫ్, లక్ష్మణ్, శ్యాం, రాములు తదితరులు పాల్గొన్నారు.

### రోగులకు పండ్ల పంపిణీ

ఇబ్రహీంపట్నం: ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా పఖ్వాడా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం బీజేపీ నేతలు దండుమైలారం ప్రభుత్వాసుపత్రిని పరిశుభ్రం చేశారు. అనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి సేవా గుణాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, శ్రీశైలం, రమేశ్‌చారి, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం రూరల్: ఉప్పరిగూడలో..



ఇబ్రహీంపట్నం: గాయత్రీ దేవి అలంకరణలో రాజరాజేశ్వరి మాత



ఇబ్రహీంపట్నం రూరల్: కొంగరకలాన్ శివాలయం వీధిలో..

## ఆదిపరాశక్తికి విశేష పూజలు

దేవీ నవరాత్రి ఉత్సవాలు ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల పరిధిలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు హారతులిచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. మాలధారణ భక్తుల భజనలతో మండపాలు, ఆలయాల వద్ద ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

– ఇబ్రహీంపట్నం, ఆమనగల్లు నెట్‌వర్క్



ఇబ్రహీంపట్నం: చిన్నారులకు పాదార్చన చేస్తున్న రజని సత్యనారాయణ దంపతులు



ఇబ్రహీంపట్నం రూరల్: పోచారంలో..



కడ్తాల్: అమ్మవారి పూజలో అధికారులు, భక్తులు



ఆమనగల్లు: కోనాపూర్‌లో..



ఇబ్రహీంపట్నం రూరల్: మార్కెట్ యార్డులో అమ్మవారికి కుంకుమార్చన చేస్తున్న భక్తులు



ఆమనగల్లు: సామూహిక కుంకుమార్చనలో మహిళలు



ఇబ్రహీంపట్నం: ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు



ఆమనగల్లు: హోమం చేస్తున్న ఆర్యవైశ్యసంఘం నాయకులు

## ఉత్సవ ఏర్పాట్లు చేపట్టండి

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



రావణాసుర దహనం నిర్వహించే గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

ఆమనగల్లు: పట్టణంలో దసరా ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో పని చేసి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శంకర్, ఆమనగల్లు సీఐ జానకీరాంరెడ్డి, ఎస్ఐ వెంకటేశ్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు శివాలయంలో ప్రతిష్ఠించిన దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రావణాసుర దహనం నిర్వహించే కళాశాల గ్రౌండ్ పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ, దసరా సంబురాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అంతర్గత రోడ్లను బాగు చేయాలని సూచించారు. ప్రధాన వీధులలో, సురసముద్రం చెర్వు వరకు, గాంధీ విగ్రహం నుంచి కళాశాల గ్రౌండ్ వరకు లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మానయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**ప్రజా సంక్షేమమే ధ్యేయం**

కడ్తాల్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన సోమరాజు స్వరూప అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. వైద్య ఖర్చులు అధికమవ్వడంతో, బాధిత కుటుంబ సభ్యులు సమస్యను స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ నుంచి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులకు రూ.2లక్షల ఎల్ఓసీ చెక్కుని ఎమ్మెల్యే అందజేశారు. రావిచేడ్ గ్రామానికి చెందిన జంగయ్యకు మంజూరైన రూ.60 వేల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, సింగిల్‌విండో డైరెక్టర్లు డాక్టర్ శ్రీను, వెంకటేశ్, నాయకులు చందోజీ, రాజేశ్, రాజేందర్‌గౌడ్, షాబుద్దీన్, యాదయ్య, జహంగీర్‌అలీ, లక్ష్మణ్, బీక్యానాయక్, అనిల్, మహేశ్, ప్రవీణ్, శ్రీకాంత్ ఉన్నారు.

## యూజీడీ పనులు ప్రారంభం

కడ్తాల్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన రూ.5 లక్షల నిధులతో నిర్మించతలపెట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను మంగళవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జంగయ్యగౌడ్, నాయకులు



పనులు ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

జవహర్‌లాల్, హీరాసింగ్, రవినాయక్, హర్యానాయక్, కిషన్‌నాయక్, యాదగిరి, తులసీరాం, నరేశ్, గోపాల్, సుబ్బానాయక్ తదితరులు ఉన్నారు.

### పాఠశాలలో స్టేజీ నిర్మాణానికి చేయూత

కడ్తాల్: మండల పరిధిలోని ముద్వీన్ జెడ్పీహెచ్ఎస్‌లో రూ.లక్ష వ్యయంతో గ్రామానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి అర్థం లక్ష్మీనారాయణ గుప్తా స్టేజీ నిర్మాణానికి ముందుకు వచ్చారు. ఈ మేరకు మంగళవారం ఆయన పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా స్టేజీ నిర్మాణ దాత లక్ష్మయ్య గుప్తాను అభినందించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్థం సంధ్యారాణి,



భూమి పూజలో లక్ష్మయ్య గుప్తా

పాఠశాల హెచ్ఎం నిర్మల, ఉపాధ్యాయులు రఘుపతి, దేశ్‌పాండే, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, మధూకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీపీల అభివృద్ధికి సహకరించాలి



నాగన్‌పల్లిలో గ్రాస్ కట్టింగ్ మెషిన్ అందజేస్తున్న రాంరెడ్డి

సర్పంచ్‌ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు రాంరెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: పంచాయతీల అభివృద్ధికి దాతలు సహకరించాలని సర్పంచ్‌ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి అన్నారు. మంగళవారం బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పోల్కంపల్లి, రాయపోల్, ముకునూర్, నెర్రపల్లి, నాగన్‌పల్లి పంచాయతీలకు గ్రాస్ కట్టింగ్ మెషిన్లు, సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ.. పంచాయతీల్లో నిధుల లేమితో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. వర్షాకాలం నేపథ్యంలో రోడ్ల వెంట గడ్డి పెరిగి పాములు, తేళ్లు వచ్చే అవకాశం ఉంటుందని గ్రాస్ కట్టింగ్ మెషిన్లు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పోల్కంపల్లి ఎంపీటీసీ మాజీ సభ్యురాలు చెరుకూరి మంగ రవీందర్, నాగన్‌పల్లి సర్పంచ్ జగన్, బీఆర్ఆర్ ఫౌండేషన్ నాయకులు నర్సింహారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు .

### రైతులకు లింగాకర్షక బుట్టల పంపిణీ



లింగాకర్షక బుట్టలతో రైతులు, అధికారులు

యాచారం: మండల పరిధి చౌదర్‌పల్లిలోని రైతులకు మంగళవారం లింగాకర్షక బుట్టల పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ, కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం ఆధ్వర్యంలో రైతుల వ్యవసాయ పొలాల్లో రైతులకు పంటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు పంటల సాగులో పురుగు ఉనికి, పురుగు ఉధ్రుతి నివారణకు లింగాకర్షక బుట్టల వాడకాన్ని రైతులకు తెలియజేశారు. పంటల సాగులో అవగాహన, చైతన్యం కలిగి ఉంటే అధిక దిగుబడి సాధించవచ్చని అధికారులు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బసవన్నప్ప, వెంకట్‌రెడ్డి, ఉదయ్‌శంకర్, యాచారం మండల వ్యవసాయాధికారి రవినాథ్, విస్తరణ అధికారి రాధ, పలువురు రైతులు పాల్గొన్నారు.



### బీఆర్ఎస్వీ నాయకుడికి నివాళి



భాను(ఫైల్)

ఇబ్రహీంపట్నం: బీఆర్ఎస్వీ మండల నాయకయుడు, బంటి యూత్ ఫోర్స్ సభ్యుడు బి.భాను(24) మంగళవారం ప్రమాదవశాత్తు స్థానిక పెద్దచెరువులో పడి మృతి చెందాడు. ఈ మేరకు కర్ణంగూడలో నిర్వహించిన అంత్యక్రియల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తువెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీ కృపేశ్, బుగ్గరాములు, జగీశ్వర్, రాష్ట్ర కార్యదర్శి రాజ్‌కుమార్, మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, మాజీ చైర్మన్ భరత్‌కుమార్, కన్నీటి వీడ్కోలు పలికి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

### ఊరెళ్తున్నారా.. జాగ్రత్త

మాడ్గుల సీఐ వేణుగోపాల్‌రావు



మాడ్గుల: దసరా పండుగా సందర్భంగా ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో స్వగ్రామాలకు వెళ్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ వేణుగోపాల్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఊర్లో వారు బంగారం, వెండి వస్తువులు, నగదు బ్యాంకు లాకర్లలో ఉంచాలని సూచించారు. ఇంటి వద్ద సీసీ కెమెరా పర్యవేక్షణ ఉండేలా చూసుకోవాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## పశుపోషణలో జాగ్రత్తలు పాటించాలి

మండల పశువైద్యాధికారి భానునాయక్

కడ్తాల్: పశుపోషణలో జాగ్రత్తలు, మెలకువలు పాటించాలని మండల పశువైద్యాధికారి భానునాయక్ పశుపోషకులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని నాగిరెడ్డిగూడతండాలో, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆవులకు గర్భధారణ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దూడలకు నట్టల నివారణ మందులు అందజేశారు. సాధారణ జ్వరంతో బాధపడుతున్న ఆవులకు, దూడలకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భానునాయక్ మాట్లాడుతూ పశువులకు సోకే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువుల్లో అనంతరం రైతుల సమస్యలు, సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, పాడి రైతులు ఉన్నారు.



పశుపోషకులకు మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ భానునాయక్

### ఘనంగా ప్రతిష్ఠాపన పూజలు

కడ్తాల్: మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో తుల్జాభవానీ ఆలయంలో మంగళవారం విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ పూజకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ తులసీరాం, నాయకులు హీరా, జవహర్‌లాల్, దుద్యానాయక్, యాదగిరి, బిక్కు, గోపాల్, జగన్, యాదగిరి, భీంజీ, రాజు, రమేశ్, రతన్, రాము, సాయికుమార్ తదితరులు ఉన్నారు.



పూజలకు హాజరైన భక్తులు

## బీఆర్ఎస్ శ్రేణులపై అక్రమ కేసులు

మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ వెంకటేశ్



మాట్లాడుతున్న వెంకటేశ్

ఆమనగల్లు: రాష్ట్ర ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతోందని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ ఆరోపించారు. కల్వకుర్తి ఎమ్మెల్యేపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టారని వచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం వెల్దండకు చెందిన విజేశ్‌నాయక్‌ను అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉప్పల వెంకటేశ్ పట్టణంలో ఆందోళన చేపట్టి విజేశ్‌నాయక్‌ను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సోషల్‌మీడియాలో వచ్చిన పోస్టును ఫార్వర్డ్ చేస్తే విచారణ చేపట్టకుండానే కేసు నమోదు చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరును, తప్పులను ఎండగడుతూ సోషల్‌మీడియాలో పోస్టులు వస్తున్నాయని, ఇది తట్టుకోలేక ప్రభుత్వ పెద్దలు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు పత్యానాయక్, నాయకులు నిరంజన్‌గౌడ్, కుమార్, మహేశ్, వెంకటేశ్, జగన్, శంకర్, విక్రం, కిశోర్, జ్యోతయ్య, శేఖర్, గణేశ్, సతీశ్, మహేశ్‌నేత, విమల, లలిత తదితరులు పాల్గొన్నారు.

**ఇళ్లు ఇచ్చి రద్దు చేస్తారా..?**

పట్టణానికి చెందిన పులికంటి మైసయ్యకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి మొదటి విడతగా రూ.1లక్ష బిల్లు ఇచ్చిన తర్వాత రద్దు చేయడమేమిటని ప్రశ్నించారు. పట్టణంలో నిలిచిపోయిన ఇందిరమ్మ ఇంటిని బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఉప్పల వెంకటేశ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ.. లక్ష రూపాయల బిల్లు చెల్లించి తిరిగి కట్టాలని హౌసింగ్ అధికారులు ఇందిరమ్మ లబ్ధిదారుడిని వేధిస్తున్నారని ఆరోపించారు. చిన్నచిన్న సాకులు చూపుతూ ఇంటి బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేసి బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.